క్లుప్తంగా

పదోన్నతులు కల్పించండి

ఎమ్మెల్యేకు భాషాపండితుల వినతి



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న భాషాపండితులు

తాండూరు: భాషా పండితులకు పదోన్నతులు కల్పించేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సభ్యులు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న తెలుగు, ఆంగ్ల, హిందీ, ఉర్దూ, పీఈటీ ఉపాధ్యాయులు శుక్రవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా భాషా పండితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాషా పండితులు వెంకటేశ్వర్లు, ఇజాజ్ అహ్మద్, రవికుమార్, వెంకటయ్య, గూడు మియా, కొత్త శ్రీనివాస్, మోహన్, అనిల్ కుమార్, శేఖర్ తదితరులున్నారు.

ఐహెచ్‌ఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మాణయ్య



మోమిన్‌పేట: ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు తెలంగాణ నుంచి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా 'స్పందన హ్యూమన్ రైట్స్' వ్యవస్థాపక అధ్యక్షుడు మాదిగ మాణయ్యను నియమించినట్లు శుక్రవారం సౌత్ ఇండియన్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాణయ్య మాట్లాడుతూ.. నేను చేసిన ఎన్నో సామాజిక సేవలను గుర్తించిన ఐహెచ్‌ఆర్‌సీ తెలంగాణ నుంచి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించడం సంతోషకరమన్నారు. వారు ఇచ్చిన బాధ్యతను శాయశక్తులా నెరవేరస్తానని తెలిపారు.

రూ.14 లక్షల ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు టౌన్: తాండూరు పట్టణం శాంతినగర్‌కు చెందిన బాడీ బిల్డర్ మహ్మద్ అమానుల్లా (రిజ్వాన్) చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.14లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం రిజ్వాన్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో రిజ్వాన్ హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా రిజ్వాన్ కుటుంబ సభ్యులతో పాటు, బీఆర్ఎస్ తాండూరు పట్టణ అధ్యక్షుడు నయీమ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా జాబ్‌మేళా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, అధికారులు

పరిగి: ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జాబ్‌మేళాకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, హబీపటేల్, బలాల తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి: ఎంఎస్‌పీ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అనంతగిరి: ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సదానంద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతామని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీని నెరవేర్చడం లేదన్నారు. వెంటనే బిల్లు పెట్టేలా ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్,నాయకులు రమేష్, పుష్పలత, మల్లేష్, కృష్ణ, ప్రకాష్, శ్రీనివాస్, పద్మమ్మ, గణేష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో.. ఆపద్బాంధవుడిలా

- అత్యవసర సమయాల్లో సేవలందిస్తున్న 108 అంబులెన్స్
- గతేడాది కొడంగల్‌లో 1,190 కేసులకు పైగా ఆస్పత్రులకు తరలింపు
- చేతులెత్తి మొక్కుతున్న ప్రమాదబాధితులు, వారి బంధువులు



108 అంబులెన్స్

కొడంగల్ రూరల్: ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రాణాపాయ స్థితిలో 108 వాహనంకు ఫోన్ చేస్తే వెంటనే వచ్చి బాధితులను ఆస్పత్రికి తరలిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఇందులో పనిచేసే సిబ్బంది అంకితభావంతో పనిచేయడం. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ప్రమాదం జరిగినా మెరుపు వేగంతో అక్కడికి వెళ్లి ప్రమాదాలకు గురయిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. గతంలో ఏదైనా ప్రమాదం జరిగితే అందుబాటులో ఉన్న వాహనాలను బతిమిలాడి, అడిగినన్ని డబ్బులు ఇచ్చి క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించేవారు. ఉమ్మడి ఏపీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టి 108 ఆంబులెన్స్‌లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రమాద సమయంలో 108కి ఫోన్ చేస్తే చాలు పైసా ఖర్చు లేకుండా అంబులెన్స్‌లో ఆస్పత్రులకు తరలించి పోయే ప్రాణాలను కాపాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు. సంఘటనా స్థలంలోనే ప్రథమ చికిత్స చేసి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ)లు ప్రాణాలు కాపాడుతున్నారు. అగ్ని ప్రమాదాలు, ఆత్మహత్యా యత్నాలు, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యానికి గురైన వృద్ధులు, గర్భిణులు తదితరులను ఆస్పత్రులకు తరలిస్తూ ప్రాణాలు కాపాడుతున్నారు.

1,190 కేసులు ఆస్పత్రికి తరలింపు..

అంబులెన్స్‌లో ఆక్సిజన్ సౌకర్యం, డెలివరీ కిట్, ఎవరైనా పురుగుమందు తాగితే కాపాడేందుకు కావలసిన పరికరాలతోపాటు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. గర్భిణులకు పురిటినొప్పులు వచ్చినప్పుడు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో పరిస్థితి చేయి దాటితే పలుమార్లు సిబ్బందే పురుడు పోసిన సందర్భాలున్నాయి. జిల్లాలో 18మండలాల పరిధిలో పదకొండు 108వాహనాల ద్వారా సిబ్బంది సేవలందిస్తున్నారు. కొడంగల్ మండలంలో 108 వాహన సిబ్బంది గతేడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు 810మంది గర్భిణులను, 95మంది ప్రమాద సంఘటనల్లో క్షతగాత్రులను, 70మంది సూసైడ్, పాముకాటుకు గురైన 15మందిని, ఇతరులు 200మందిని ఆస్పత్రులకు తరలించి చికిత్సలు అందించారు. ఏడాదిలో మొత్తం 1,190 కేసులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించేందుకు సిబ్బంది కృషిచేశారు.

అదృష్టంగా భావిస్తున్నా



108 వాహనంలో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులకు 108 వాహనంలోనే ప్రథమ చికిత్సలు అందించాం. బాధితులు, కుటుంబ సభ్యులు ఓవైపు బాధపడుతూనే అభినందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ ఉద్యోగం ఎంతో సంతృప్తినిస్తోంది.

– రవీందర్, ఈఎంటీ, కొడంగల్

వాహనానికి దారివ్వాలి



ప్రమాదాలు జరిగిన సమయంలో చాలా మంది ఫోన్లు చేస్తారు. సంఘటనా స్థలానికి వెళ్లాక క్షతగ్రాలను వాహనంలో ఎక్కించేందుకు పక్కనున్నవారు వెనకడుగువేస్తారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తప్పు లేదు. 108 వాహనానికి వాహనదారులు దారిస్తే క్షతగాత్రులను సరైన సమయంలో ఆస్పత్రికి తరలించవచ్చు.

– ఆంజనేయులు, ఈఎంటీ, కొడంగల్

ప్రాణాలు కాపాడితే తృప్తినిస్తుంది



ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగ్రాలను 108వాహనం ద్వారా ప్రాణాలు కాపాడితే ఎంతో తృప్తినిస్తుంది. ఒక్కోసారి క్షతగాత్రులు ఆలస్యమవుతుందని కోపగించుకుంటున్నా, తిట్టినా త్వరగా ఆస్పత్రులకు తరలించడంపైనే దృష్టిసారిస్తాం. ప్రాణాపాయం నుంచి బయటపడిన క్షతగాత్రులు అభినందించిన సందర్భాలు చాలా ఉన్నాయి.

– సంజీవరావు, పైలెట్, 108 వాహనం

నిరంతర సేవలు కొనసాగుతాయి



జిల్లాలో 18 మండలాల పరిధిలో పదకొండు 108వాహనాల ద్వారా మెరుగైన సేవలందించేందుకు కృషిచేస్తున్నాం. 108 వాహనాల్లో అత్యవసరమైన వైద్య సేవలు అందించడంలో ఈఎంటీలది ప్రత్యేక పాత్ర. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తుండగా ఎంతో మంది ప్రాణాలతో బయటపడ్డారు. బాధితులు 108వాహన సిబ్బందిని ఆపద్బాంధవులుగా కొలవడం హర్షించదగిన విషయం. ప్రజలు సహకరించాలి.

– విఘ్నేశ్వర్, 108, 104, 1962వాహన (ఈఎంఈ), వికారాబాద్

యోగా తరగతులు నిర్వహించాలి: ఎంఈఓ

బొంరాస్‌పేట: పాఠశాలల్లో యోగా తరగతులు నిర్వహించాలని బొంరాస్‌పేట, దుద్యాల, కొడంగల్ మండలాల ఎంఈఓ కె.రాంరెడ్డి తెలిపారు. ఆయా మండలాల్లోని పాఠశాలల హెచ్‌ఎంలు, కేజీబీవీ ఎస్‌ఓలు తమ పాఠశాలల్లోని విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం యోగాతరగతులు నిర్వహించాలన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

మర్పల్లి: మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ బ్లాక్–2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపూర్, రావులపల్లి, కుదుగుంట, పెద్దాపూర్ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఐనెల్లి రాచన్న, సురేష్, రఫియుద్దీన్, మధుకర్‌రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ నర్సింహులుతో కలిసి ఆయన పల్లెపల్లెకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, జిల్లా ఉపాధాక్షులు గోపాల్, కార్యదర్శులు సంజీవరెడ్డి, ప్రభాకర్, బీసీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నాగేష్, మండల ఉపాధ్యక్షుడు సలీం, పట్లూర్ ఎంపీటీసీ మజుల మహేష్, రావులపల్లి సర్పంచ్ దేవమ్మ అబ్రహాం, నాయకులు ఉన్నారు.

పశువైద్య శిబిరం

పెద్దేముల్: మూగ జీవాలను సీజన్ వ్యాధుల నుంచి కాపాడాలని పెద్దేముల్ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటరాజు అన్నారు. పెద్దేముల్ మండల జనగాంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో 25 గెదేలు, 195 గొర్రెలు, 207 మేకలకు వైద్యం అందించారు. డాక్టర్ పుణ్ణయ్య, సిబ్బంది చంద్రశేఖర్, శేఖర్, నరేందర్ పాల్గొన్నారు.

సగర సంఘం సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి: సంఘాలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో సగర సంఘం 2023 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కంకల్ వెంకటేశం సగర సంఘం కమ్యునిటీ భవనానికి మున్సిపాలిటీ పరిధిలోని తుంకలగడ్డలో రెండు ఎకరాల భూమిని విరాళంగా అందించారు. సరగ సంఘం కమ్యునిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. సగర సంఘం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు రవిసగర, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య సగర, నాయకులు తిరుపతి, కృష్ణయ్య, గోపాల్, కేశవులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

కుల్కచర్ల: విద్యార్థులు ఆర్థిక అక్షరాశ్యత, ఆన్‌లైన్ మోసాలపై అవగాహనను పెంచుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సతీష్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలకేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆర్థికపరమైన లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులు ఆర్థికపరమైన అంశాలపై అవగాహనను పెంచుకోవడంతో పాటుగా తమ తల్లిదండ్రులకు ఆన్‌లైన్‌లో జరిగే మోసాలపై తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, సర్వీస్ ప్రొవైడర్ స్వేత, వార్డుసభ్యులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌పై దాడిని ఖండిస్తున్నాం

రౌండ్ టేబుల్ సమావేశంలో యూటీఎఫ్ నేతలు

అనంతగిరి: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై మతోన్మాదులు చేసిన దాడి హేయమైన చర్య అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం అన్నారు. వికారాబాద్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి నర్సింహులు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వినోద్, పరమేష్, నరేందర్, బాబురావు, ప్రజాసంఘాల నాయకులు మైపాల్, ఆనంద్, పరమేష్, అజయ్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుతో పేదలకు మేలు



పరిగి: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి



అనంతగిరి: వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే ఆనంద్

ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, ఆనంద్

పరిగి: కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి మండల పరిధిలోని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ విడుత కంటి వెలుగు పథకాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ రజిత, ఎంపీడీఓ శేశగిరి శర్మ, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్, సీనియర్ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దులూర్‌లో మెడికల్ క్యాంప్ పరిశీలన..

అనంతగిరి: కంటి వెలుగు పథకం సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం సిద్దులూర్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు మెడికల్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, అర్చన, ఎంపీఓ నాగరాజు, ఉపాధిహామీ ఈసీ నవీన్, పంచాయతీ కార్యదర్శి మధుకర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో..

బంట్వారం: మండల పరిధిలోని మద్వాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో శుక్రవారం 146 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బంట్వారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, ఎంపీఓ విజయ్‌కుమార్, క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ అక్షయ్, హెల్త్ సూపర్‌వైజర్ త్రివర్ణ, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరంలో రెండవ రోజు 192 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కోట్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతిక, క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ పూజాషిండే, హెల్త్ సూపర్ వైజర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

కుల్కచర్ల: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల సీహెచ్‌ఓ చంద్రప్రకాష్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కుల్కచర్ల, అంతారం, బండవెల్కిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాను ఆయన పరిశీలించారు. కుల్కచర్ల సర్పంచ్ సౌమ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మెడికల్ అసిస్టెంట్ వెంకట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగసమందర్ గ్రామంలో..

ధారూరు: కంటి వెలుగు కార్యక్రమం అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తుందని ధారూరు ఎంపీపీ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించండి

ఎమ్మెల్యేకు మైనార్టీ నేతల వినతి

ధారూరు: మండల కేంద్రంలోని ఉర్దూమీడియం పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పాఠశాలలో విషసర్పాలు, పందులు, మేకలు, పశువులు వస్తున్నాయని ధారూరు మండల మైనార్టీ యూత్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్య పరిష్కరించాలని.. అలాగే ప్రస్తుతం పాఠశాలలో 9వ తరగతి వరకు మాత్రమే కొనసాగుతుందని, వచ్చే సంవత్సరంలో 10వ తరగతిని ప్రవేశపెట్టాలని సభ్యులు మోయినోద్దిన్, సల్మాన్, అజీమ్, సత్తార్, అన్వర్, అమీర్, గఫార్, సాదిక్ కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్: ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, మద్దూరు, కోస్గి మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాల్లో పూజలు చేశారు.

బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో..

బొంరాస్‌పేట: ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: జెడ్పీటీసీ

మర్పల్లి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మర్పల్లి జెడ్పీటీసీ మధుకర్ అన్నారు. మండల కేంద్రంలో పీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఓపన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రరంభించారు. పీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలు వారం రోజుల పాటు కొనసాగుతాయని పీఎంఆర్ యువసేన నిర్వాహకులు కొండపల్లి రాచన్న తెలిపారు. డీసీసీబీ మాజీ డైరక్టర్ ప్రభాకర్‌గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీశైలంగౌడ్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సోహెల్ షరీఫ్, మర్పల్లి ఎంపీటీసీ సంగీత వసంత్, మార్కెట్ కమిటీ డైరక్టర్ గౌస్, బీఆర్ఎస్, మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరడమ్మ జాతర

తాండూరు రూరల్: మండల పరిధిలోని బెలకటూర్‌లో శుక్రవారం ఊరడమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలతో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించండి

డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

పూడూరు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి ప్రభుత్వం కృషిచేస్తోందని డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి, చన్గోముల్, కడుమూరు, కంకల్, పెద్ద ఉమ్మెంతాల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాంకులు సాధించాలనే బీఎంఆర్ ట్రస్టు ద్వారా స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నామని అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని పట్టుదలతో చదివి ఉన్నత ర్యాంకులు సాధించాలని సూచించారు. పరిగి నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జయమ్మదాస్, శ్రీధర్ గుప్త, సంతోషవీరన్న, సత్యనారాయణరెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పీఏసీఎస్ డైరెక్టర్లు శ్రీశైలం గౌడ్, చెన్నయ్య, నాయకులు రైనాచంద్, రాజేందర్‌గౌడ్,భాస్కర్‌రెడ్డి, వెంకటస్వామి, అఫ్జల్, నర్సింహులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులివ్వండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ రజిత, నాయకులు

పరిగి: చిట్యాల గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆ గ్రామ సర్పంచ్ రజిత, బీఎస్పీ నాయకులు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయన్నారు. విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేక చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పరిగి, షాద్‌నగర్ రోడ్డు మరమ్మతులు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆనంద్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు చేరుకోవాలి



విద్యార్థులను సన్మానిస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన విద్యార్థులకు సన్మానం

పెద్దేముల్: అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గాయత్రి, రాష్ట్రస్థాయి సోషల్ ఫోరం టెస్టులో ప్రతిభ చాటిన కేజీబీవీ 10వ తరగతి విద్యార్థిని మహేశ్వరిని శుక్రవారం మారేపల్లి కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఘనంగా సన్మానించారు. తాండూరు మార్వాడి యువమంచ్, పెద్దేముల్ టీఎస్ పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో దీపావళి సమయంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మార్వాడి యువమంచ్ అధ్యక్షుడు మోహన్‌బుచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను వెలికితీసి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. మహేశ్వరి భవిష్యత్‌లో ఉన్నత విద్యా చదువటానికి తమవంతు సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. పెద్దేముల్ మండలంలో ఇలాంటి ప్రతిభగల విద్యార్థులు ఉండటం సంతోషంగా ఉందన్నారు. వారి ఉన్నత చదువులకు తమవంతు సహకారంఅందజేస్తామన్నారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరిని అభినందించారు. మార్వాడి యువమంచ్ ప్రతినిధులు అనీల్ శార్ధ, అరుణ్ శార్ధ, పవన్‌సోని, ముఖేష్‌సోమాని, సోషల్ వర్కర్ వెంకటయ్య, పీఆర్‌టీయూ సంఘం ప్రతినిధులు వెంకటరెడ్డి, రాజశేఖర్, నవీన్‌కుమార్, చంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు ప్రాధాన్యత కల్పిస్తాం

ఎమ్మెల్యే ఆనంద్



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

అనంతగిరి: బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పిస్తామని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్‌లోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేతలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనంద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. పార్టీలో యువత, మహిళల ప్రాధాన్యతను పెంచాలన్నారు. అందరితో సమన్వయంతో పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీకాంత్‌రెడ్డి, గోపాల్, సురేష్, అనంత్‌రెడ్డి, కృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, కార్యకర్తలు పాల్గొన్నారు.